మహిళలకు అండగా

## కేంద్ర ప్రభుత్వ పథకం..



5వ పేజీలో..

www.bhadradrinews.com


# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

చంద్రయాన్ 2 డేటాతో

## ఇస్రో పోలార్ మ్యాప్



5లో..

హైదరాబాద్, సంపుటి : 3 సంచిక: 287 ఆదివారం 9-11-2025 ఎడిటర్ : చెంగపాంగు సైదులు పేజీలు : 6 వేల:5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam





## బెంజ్ ఉన్నా గంజికే కనెక్ట్ అయ్యా

- **బెంజ్‌లో తిరిగినా గతాన్ని మరిచిపోవద్దు**
- **టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**


**హైదరాబాద్, నవంబర్8 :** బెంజ్ కారులో తిరిగే స్థోమత ఉన్నప్పటికీ తాను గంజికే కనెక్ట్ అయిన వ్యక్తినని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఒకప్పుడు గంజి తాగిన వాళ్లు ఆ తర్వాత కారులో తిరుగుతూ తాము గతంలో గడిపిన జీవితాన్ని మరిచిపోతున్నారని ఆయన అన్నారు. శనివారం సంగారెడ్డిలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తన మిత్రులతో సరదాగా మాట్లాడుతూ, దేశం, రాష్ట్రంలో ఇది పెద్ద సమస్యగా మారిందని ఆయన అన్నారు. గంజి తాగి బతికిన వాళ్లు బెంజ్‌లో తిరిగినప్పటికీ గతాన్ని మరిచిపోకూడదని ఆయన అన్నారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- **లౌకికవాద పునాదులపై ఏర్పడిన పార్టీ ఇది**
- **సమాజంలోని అన్ని వర్గాల ప్రజలని అభివృద్ధిలోకి తీసుకురావడం కోసం పనిచేస్తోంది**
- **నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం**
- **ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ లౌకికవాద పునాదుల మీద ఏర్పడిరదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలని అభివృద్ధిలోకి తీసుకురావడం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ సమాజం కోసం పని చేస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించడం కోసం క్రైస్తవ ప్రతినిధులు సమావేశం కావడం శుభ పరిణామామని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి, దీవించడం కోసం ఇక్కడకు వచ్చిన పాస్టర్లకు క్రైస్తవ సంఘ ప్రతినిధులకు ధన్యవాదాలు చెప్పారు. పేదరికంలో ఉన్న ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి ఎదగడం కోసం.. వారిని ముందుకు నడిపించడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అజయంగా నిలవాలని ప్రార్థనలు చేయడంతో పాటు ఆశీస్సులు అందిస్తున్నారని ఆయన చెప్పారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. ఈ సమాజానికి సంబంధించి ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం మీ అందరి పైన ఉందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత మీ పైనే ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.



## సీఎంకు ఉప ముఖ్యమంత్రి శుభాకాంక్షలు

- **ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్ష**

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రివర్యులు ఆయురారాగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజా సేవలో కొనసాగాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## ఎంజీఎం ఆసుపత్రిని పట్టించుకోండి

- **రోగులకు బేసిక్ మందులు ఇవ్వలేని పరిస్థితి**
- **జిల్లా మంత్రులు ఆసుపత్రిని సందర్శించి సమస్యలు తెలుసుకోవాలి**
- **డాక్టర్లకు నర్సులకు చేతులెత్తి మొక్కిన తప్పులేదు**
- **తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**వరంగల్ :** ఉత్తర తెలంగాణ లోనే పెద్ద ఆసుపత్రి అయిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిని పట్టించుకోవాలని రోగులకు మెరుగైన సేవలు అందించాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుట్ల కవిత అన్నారు. శనివారం ఆమె వరంగల్లోని ఎంజిఎం హాస్పిటల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అత్యవసర విభాగం తో పాటు ల్యాబ్లు ఇతర వార్డులను పరిశీలించారు. అక్కడ రోగులతో మాట్లాడారు. ఆసుపత్రి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో కవిత మాట్లాడుతూ వరంగల్లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మధ్యలోనే ఆగిపోయింది అన్నారు. దీంతో ఎంజిఎం మీద ఒత్తిడి పెరిగిందని అన్నారు. ప్రజా పాలన పేరుతో వచ్చిన ప్రభుత్వాలు ఆసుపత్రిలో కనీస మెయింటినెన్స్ చార్జీలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. సూది ఉంటే దూది లేదు దూది ఉంటే సూది లేదు అన్న చందంగా ఎంజీఎ ఆసుపత్రి నడుస్తుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మంత్రులు ఎంజీఎం ఆసుపత్రి తోపాటు సికేఎం ప్రసూతి ఆసుపత్రినిసందర్శించి అక్కడి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని కవిత కోరారు. ఆస్పత్రిలో ల్యాబ్ టెస్టులు చేద్దామంటే కావాల్సిన కెమికల్స్ లేని పరిస్థితి ఉందని దీంతో పేషెంట్లు ప్రైవేటు ల్యాబ్లను ఆశ్రయించాల్సి వస్తుంది అన్నారు. ఇది టిఆర్ఎస్ హయాంలోనైనా కాంగ్రెస్ హయాంలోనైన జరిగినా తప్పు తప్పే అన్నారు. రాజకీయాలు ఏమైనా ఉంటే అవి చివరి సంవత్సరంలో చేసుకుందామన్నారు. ఐ సి యు లో బెడ్ ఇద్దరు ఉన్నారని ఇది ఇబ్బందికరమైన పరిస్థితి అన్నారు. డాక్టర్లకు నర్సులకు చేతులెత్తి మొక్కిన తప్పు లేదన్నారు. వారు సాయ శక్తుల సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఆసుత్రి లో అదనపు బెడ్స్ మంజూరు చేయడం లేదని కవిత అన్నారు. జిల్లా కలెక్టర్ పట్టించుకోవాలని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇది రాజకీయం కాదని అన్నారు జాగృతి జనం బాటలో భాగంగా సమస్యలపై పోరాటం చేస్తామని కవిత వివరించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత వెంట జాగృతి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపికి ఎల్లవేళలా ప్రవాసుల ఆదరణ

- **జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ అండగా నిలవాలి**
- **కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్**



**హైదరాబాద్, నవంబర్8:** ఇద్దరు సభ్యుల బీజేపీ.. ఇప్పుడు దేశంలోనే ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీగా నిలవడంలో ప్రవాసీల పాత్ర మరువరానిదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్థిరపడిన ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులతో కలిసి భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా ఆత్మీయ సమ్మేళనాన్ని సోమాజిగూడలోని ఓ హోటల్‌లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడించడంలో ప్రవాసీలు అత్యంత కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్నో ఉద్యమాల తరువాత తెలంగాణ పుట్టిందన్న ఆయన పదేళ్ల పాటు కుటుంబ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు. అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ఎంఐఎంతో ఒప్పందాలు చేసుకుని తమ ప్రభుత్వాలను నడిపాయని ఆరోపించారు. నవీన్ యాదవ్ అప్పుడు ఎంఐఎం.. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున పోటీపడుతున్నాడని, ఈ పార్టీల ఒప్పందం ఎలా ఉందో తేటతెల్లం అవుతుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు జూబ్లీహిల్స్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ఘనమైన బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దివాలా తీసిందన్నారు. కాంగ్రెస్ వచ్చాక పరిస్థితులు మరింత దిగజారాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ రానుందని, అందుకు జూబ్లీహిల్స్ గెలుపు నాంది కావాలని ఆకాంక్షించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ దేశం, సమాజం కోసం బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన

- **నిలిచిపోయిన వియత్నాం ఎయిర్‌లైన్స్ విమానం**

**హైదరాబాద్, నవంబర్8 :** శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు శనివారం ఆందోళన చేపట్టారు. వియత్నాం ఎయిర్‌లైన్స్ కు చెందిన వీఎన్-984 విమానం శుక్రవారం రాత్రి శంషాబాద్ నుంచి వియత్నాంకు వెళ్లాల్సి ఉంది. కానీ సాంకేతిక సమస్య తలెత్తడంతో అధికారులు సర్వీసును నిలిపివేశారు. 200 మంది ప్రయాణికులు రాత్రంతా విమానాశ్రయంలోనే ఉండిపోయారు. ఈ క్రమంలో ఎయిర్‌లైన్స్ సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. మరోవైపు భారీ మరమ్మతుల కారణంగా ఈ విమాన సర్వీసును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు శనివారం ఉదయం 11 గంటలకు అధికారులు ప్రకటించారు. రీషెడ్యూల్ చేసిన విమానంలో ప్రయాణికులను పంపిస్తామని, అలా వెళ్లడానికి ఇష్టం లేని



ప్రయాణికులకు పూర్తిస్థాయిలో టికెట్ డబ్బులు రీఫండ్ చేస్తామని హామీ ఇచ్చారు. కౌలాలంపూర్ వెళ్లాల్సిన విమానంలోనూ సాంకేతిక సమస్య ఏర్పడింది. దీంతో నిర్దేశిరచిన సమయం కంటే 6 గంటల ఆలస్యంగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరింది. ఢిల్లీలో తలెత్తిన ఏటీసీ సాంకేతిక సమస్య వల్ల ఢిల్లీ, ముంబయి, శివమొగ్గ విమానాలు రద్దయ్యాయి. గోవా వెళ్లాల్సిన విమానం ఆలస్యంగా బయలుదేరింది.

## మహారాష్ట్రలో భారీ కుంభకోణం!?

**మంత్రి ప్రతాప్ సర్‌నాయక్‌పై ప్రతిపక్షాల ఆరోపణలు**

**భయాందర్, నవంబర్8 :** మహారాష్ట్రలో రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ. 3 కోట్లకే దక్కించుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్ భూకుంభకోణం కేసు ఇప్పటికే రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతుండగా, తాజాగా రాష్ట్ర మంత్రిపై వచ్చిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయాందర్‌లో దాదాపు రూ. 200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని రూ. 3 కోట్లకే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఆ స్థలలోనే ఆయన ఓ విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు. ఈ విషయం గురించి తాను కూడా విన్నానని, కానీ దీనిపై ఎవరి దగ్గరి నుంచి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ప్రతిపక్షాలు తమకు ఫిర్యాదు చేయడం మానేసి, మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేసేందుకే సమయం కేటాయిస్తున్నాయని విమర్శించారు. ఈ భూమికి సంబంధించి ఏదైనా ఫిర్యాదు అందితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, రూ. 18,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్‌కు చెందిన సంస్థకు రూ. 300 కోట్లకే విక్రయించినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై దర్యాప్తునకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మంత్రిపై కూడా ఆరోపణలు రావడం గమనార్హం.




## బ్రెజిల్‌లో సుడిగాలుల బీభత్సం.. ఐదుగురు మృతి

**బ్రసిల్లా, నవంబర్ 8 :** దక్షిణ బ్రెజిల్‌లోని ఒక పట్టణంలో కొన్ని ప్రాంతాలను సుడిగాలి తుడిచి పెట్టింది. దీంతో ఐదుగురు మృతి చెందారు. 130 మందికి గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. పరానా రాష్ట్రంలోని రియో బోనిటో డో ఇగువాకు అనే మునిసిపాలిటీలో సంభవించిన సుడిగాలి వల్ల కార్లు బోల్తాపడ్డాయి. ఇళ్లు దెబ్బతిన్నాయి అని స్థానిక వాతావరణ శాఖ తెలిపింది. ఈ సుడిగాలికి ఐదుగురు మృతి చెందినట్లు నిర్థారించినట్లు పరానా పౌర రక్షణ శాఖ ఓ ప్రకటనలో నివేదించింది. ఈ ఘటనలో 30 మందికి తీవ్రగాయాలయ్యాయని, వంద మందికి మాత్రం స్వల్పగాయాలయ్యాయని స్థానిక రెస్క్యూ ఏజెన్సీ తెలిపింది. 14 వేల జనాభా కలిగిన రియో బోనిటో డో ఇగువాకులో గంటకు 180 నుండి 250 కిలోమీటర్ల వేగంతో వీచినట్లు పరానా పర్యావరణ వాతావరణ శాఖ తెలిపింది. ఈ విపరీతమైన గాలుల వల్ల చెట్లు కూలిపోయాయి. రాతి భవనాలకు కూడా నష్ట వాటిల్లందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ఘటనపై పరానా గవర్నర్ రతినో జూనియర్ స్పందించారు. భద్రతా బలగాలు అప్రమత్తమై ఈ తీవ్ర తుఫానుల బారినపడిన నగరాలను పర్యవేక్షిస్తున్నాయని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో తెలిపారు. పరానాతో పాటు దక్షిణ రాష్ట్రాలైన శాంటా కాటరినా, రియో గ్రాండేడో సుల్‌లకు కూడా తుఫానులు సంభవించవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## నోబెల్ శాస్త్రవేత్త జేమ్స్ డి వాట్సన్ కన్నుమూత

**వృద్ధాప్య సమస్యలతో మరణించినట్లు ప్రకటన**



**న్యూయార్క్, నవంబర్8 :** జీవం ఉనికికి కారణమైన జన్యు పదార్థం డీఎన్ఏ నిర్మాణాన్ని కనుగొన్న అమెరికన్ శాస్త్రవేత్త జేమ్స్ డీ వాట్సన్ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో 97 వయసులో కన్నుమూశారు. న్యూయార్క్‌లోని కోల్డ్ స్ప్రింగ్ హార్బర్ లేబొరేటరీ ఈ విషయాన్ని ధ్రువీకరించింది మెలికలు తిరిగిన నిచ్చెన ఆకారంలో ఉన్న డీఎన్ఏ నిర్మాణాన్ని డబుల్ హెలికల్ స్ట్రక్చర్ అని పిలుస్తారు. ఈ అమరికను కనుగొన్నందుకు బ్రిటన్ శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ క్రిక్, మారిస్ విల్కిన్స్‌లతో కలిసి జేమ్స్ డీ వాట్సాన్ 1962లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు. డీఎన్ఏకు సంబంధించి రొసాలిండ్ ఫ్రాంక్లిన్, మారిస్ విల్కిన్స్ రూపొందించిన ఎక్స్ రే చిత్రాల ఆధారంగా వాట్సాన్, క్రిక్‌లు 1953లో డబుల్ హెలికల్ స్ట్రక్చర్‌ను వివరించారు. అయితే, 1958లోనే రోసాలిండ్ ఫ్రాంక్లిన్ కన్నుమూయడంతో ఆమెకు నోబెల్ బహుమతి దక్కలేదు. జేమ్స్ డీ వాట్సన్ 1928లో చికాగోలో జన్మించారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగోలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన ఆ తరువాత ఇండియానా యూనివర్సిటీలో జన్యుశాస్త్రంలో పీహెచ్‌డీ చేశారు. 1951లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన కావెండిష్ లేబొరేటరీలో చేరారు. అక్కడే ఆయనకు క్రిక్ పరిచయమయ్యారు. ఆ తరువాత ఇద్దరూ కలిసి డీఎన్ఏ అమరిక గురించి తెలుసుకునేందుకు విస్తృత పరిశోధనలు చేశారు. చివరకు జీవం గురించి కీలక రహస్యాన్ని ఛేదించారు. మానవ జన్యుక్రమాన్ని తెలుసుకునేందుకు ప్రారంభించిన హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్టుకు జేమ్స్ 1990లో నేతృత్వం వహించారు. అయితే ప్రభుత్వ విధానాలతో విభేదించి కొంత కాలానికే తప్పుకున్నారు. జేమ్స్ తీరు కొన్ని సార్లు వివాదాలకూ దారి తీసింది. 2007లో ఓ పత్రికా ఇంటర్వ్యూలో ఆయన కామెంట్స్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆఫ్రికా జాతీయులతో పోలిస్తే శ్వేతజాతీయుల మేధోసామర్థ్యం ఎక్కువని కామెంట్ చేయడంపై కలకలం రేగింది. ఇక వాట్సన్, క్రిక్‌ల ఆవిష్కరణ జీవశాస్త్రంలో అనేక మార్పులను తెచ్చింది. జెనెటిక్ ఇంజినీరింగ్, జీన్ థెరపీ, బయోటెక్నాలజీ వంటి ఆధునిక శాస్త్రాలకు పురుడు పోసింది. డీఎన్ఏ ఆవిష్కరణకు సంబంధించి తన అనుభవాలను వివరిస్తూ వాట్సన్ 1968లో ది డబుల్ హెలిక్స్ అనే పుస్తకాన్ని కూడా రాశారు.

## నర్స్ పాపానికి 10మంది పేషెంట్లు ఔట్

**బెర్లిన్, నవంబర్8 ::** రోగులకు సేవ చేసి వారి ప్రాణాలు కాపాడాల్సిన ఓ నర్స్ దారుణానికి ఒడిగట్టింది. ఏకంగా 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపడానికి ప్రయత్నించింది. చివరకు పాపం పండి జైలు పాలైంది. తాజాగా, నర్సు కేసుపై విచారణ జరిపిన కోర్టు ఆమెను దోషిగా తేల్చింది. జీవిత ఖైదు విధించింది. ఈ సంఘటన జర్మనీలో చోటుచేసుకుంది. ఆ పూర్తి వివరాల్లోకి వెళితే.. జర్మనీలోని ఆచెన్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ స్థానికంగా ఉండే ఆస్పత్రిలో నర్సుగా పని చేసేది. ఆమెకు తరచుగా నైట్ డ్యూటీలు పడుతూ ఉండేవి. ఆస్పత్రిలో పేషెంట్లు ఎక్కువగా ఉండటంతో పని చేయటం ఆమెకు ఇబ్బందిగా అనిపించింది. దీంతో ఓ దారుణమైన నిర్ణయం తీసుకుంది. వృద్ధ పేషెంట్లకు ఇంజెక్షన్లు ఇచ్చి చంపేసింది.



2023 డిసెంబర్ నుంచి మే 2024 మధ్య కాలంలో 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపటానికి ప్రయత్నించి విఫలమైంది. ఆమె నైట్ డ్యూటీలో ఉన్నప్పుడే ఎక్కువ మంది చనిపోతుండటంతో ఆస్పత్రి ఉన్నతాధికారులకు అనుమానం వచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. ఆమెను అరెస్ట్ చేశారు. అప్పటినుంచి కోర్టు ప్రొసీడింగ్స్ జరుగుతున్నాయి. బుధవారం ఆచెన్ కోర్టు ఈ కేసుపై విచారణ జరిపి తుది తీర్పు వెలువరించింది. ఆమెను దోషిగా తేల్చి, జీవిత ఖైదు విధించింది. దీనిపై కోర్టుకు సంబంధించిన అధికార ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ.. ఆమె 15 సంవత్సరాలకే విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ తీర్పుపై పైకోర్టును ఆశ్రయించవచ్చని తెలిపారు.

# ప్రజలను మోసం చేస్తూ అవినీతికి పాల్పడ్డ చరిత్ర బిఆర్ఎస్‌ది

**- ఆ పార్టీకి ఓటు హక్కుతో తగిన బుద్ధి చెప్పండి**

**- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,మల్లి బాబు యాదవ్**





**కామేపల్లి,నవంబర్ 8 (భద్రాద్రిన్యూస్):** తెలంగాణ రాష్ట్రం లోని గతం ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసి అవినీతికి పాల్పడ్డ చరిత్ర ఆ బిఆర్ఎస్ పార్టీదని మళ్లీ మాయమాటలు చెప్పి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందాలని చూస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ అన్నారు.శనివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు బోరబండ,కార్మిక నగర్, రహమత్ నగర్,యూసుఫ్ గూడా తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల సభలలో వారు మాట్లాడుతూ మతం పేరుతో బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రజల ముందుకు వస్తుందని వారిని గెలిపించిన ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు.నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే అన్ని పార్టీలకు బుద్ధి చెప్పాలని నిరంతరం అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపిస్తే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మూల మధుకర్ రెడ్డి,భాదావత్ నాగరాజు, భూక్యా నాగేంద్రబాబు,రవి, పుల్లయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాతానిగూడెంలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి**

**- పార్టీ జెండా ఆవిష్కరించిన మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ**



**కామేపల్లి నవంబర్ 8 (భద్రాద్రిన్యూస్):** మండల పరిధిలోని సాతానిగూడెం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి ఈ సందర్భంగా వారు గ్రామ కూడలిలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసి పండ్లు మిఠాయిలు పంపిణీ చేసినారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆనాడు కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువస్తే, ఈరోజు కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని పిసిసి ప్రెసిడెంట్ గా పగ్గాలు చేపట్టి అనతి కాలంలోనే,టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని.రాష్ట్రంలో ప్రజాపాలన చేపట్టి ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ ఆరు గ్యారెంటీలు నెరవేరుస్తూ పరిపాలిస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ జన్మదినం సందర్భంగా వారికి మండల కాంగ్రెస్ కమిటీ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు ఇలాంటి మరెన్నో జన్మదిన కార్యక్రమాలు జరుపుకోవాలని వచ్చే పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ నే అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ,గ్రామ శాఖ అధ్యక్షులు కీసర నరసింహారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్ల వేణు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు భావు సింగ్,మండల మహిళా అధ్యక్షురాలు అనురాధ, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు,వరి కోళ్ల సైదులు,మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుండ్ల రామకృష్ణ, మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య మాజీ సర్పంచ్ కోడం సులోచన, నాయకులు సత్తి వీరబాబు స్వామి,బాబు నాయక్, సంద్ర వెంకటయ్య,సుర నాగేశ్వరావు,శ్రీనివాస్, ప్రభుదాసు, దిండిగాలశబరినాథ్,ఎరుకల రమేష్, రెడ్యా,యాలమద్ది నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 08(భద్రాద్రి న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించడం మహాలక్ష్మి పథకం రైతు రుణమాపి దీపం పథకం ఇందిరమ్మ ఇండ్లు సన్న బియ్యం .తెల్ల రేషన్ కార్డులు ప్రజా పాలన ఇచ్చి తెలంగాణ ప్రజలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేని చెప్పారు .ఈ సందర్భంగా జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చిలువేరు శంకర,బిసి సెల్ మండల అధ్యక్షులు రత్తిపెల్లి యాదయ్య, మాజీ వార్డ్ మెంబర్ బొమ్మరబోయిన రవికుమార్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల లింగస్వామి గార్లపాటి వెంకటేశ్వర్లు గుప్తా ,పాలకూర స్వామి గౌడ్ ,గుండమల్ల బాలకృష్ణ కడారి యశ్వంత్ యాదవ్ వనమోని వెంకటేశం, చింతల లింగస్వామి పెద్దగోని విష్ణు,అంతటి స్వామి రేవనపల్లి గోపాలు గుండమల్ల బలరాం ఎండి యూసుఫ్,అబ్బనగోని వంశీ యాదవ్,చెరుకుపల్లి శివ,బద్దుల యాదగిరి యాదవ్,బల్గురు శివ,వలిగొండ మాధవులు,గుండమల్ల బాలకృష్ణ, బాలగోని భూపాల్ ,ఏపూరి గోపాలు రాపర్తి బాలయ్య, ఉప్పర గోని జంగయ్య, రాస మల్ల వెంకటయ్య ,రాసమల గాలయ్య, ఉప్పరగోని అంజయ్య, మహేశ్వరం విగ్నేశ్వర్ ఈసం శివకుమార్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

## కామేపల్లి మండల కేంద్రంలో

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్యా సీతారాములు**

**- మాజీ గ్రామ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్**

**- మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం**





**కామేపల్లి,నవంబర్ 8 (భద్రాద్రిన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కామేపల్లి మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు అభిమానులు నిర్వహించారు.కామేపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా సీతారాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కామేపల్లి మాజీ ఎంపీటీసీ,పార్టీ సీనియర్ నేత దొడ్డిగర్ల సుందరం పాల్గొని కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో సీతారాములు.అజ్మీర రాందాస్.దొడ్డిగర్ల సుందరం మాట్లాడుతూ. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి రైతు పక్షన పాటుపడటంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భగవంతుడు వారికి కుటుంబ సభ్యులకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు,రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు మరో 10 సంవత్సరాలు రేవంత్ రెడ్డికి మరింత శక్తిని ఇవ్వాలని మండల కేంద్రంలో శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భగవంతుని ప్రార్థించారు.మిఠాయిలు ప్రజలకు పంచారు ఈ కార్యక్రమంలో కామేపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్. యువజన నాయకుడు శోభన్ నాయక్,తంగళ్ళపల్లి తిరుపతయ్య,యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అజ్మీర శివ నాయక్,కేశగాని శ్రీనివాస్ గౌడ్,కాలంగి చలం,రాందాసు,గణేష్,కొర్ర రాములు,దానియేలు, ఏర్పుల సుశీల కొర్ర ద్వాలి తదితరులు పాల్గొన్నారు..

## కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**పాలేరు, నవంబర్ 7 (భద్రాద్రి న్యూస్):** కూసుమంచిలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... ఇళ్లులేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు సహాయం, యువతకు ఉపాధి అవకాశాలు ఇవన్నీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పుల సంకేతాలని పేర్కొన్నారు. పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే సంక్షేమ పాలన రాష్ట్రంలో అమలవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా బాలా త్రిపుర సుందరి అమ్మవారి కి ప్రత్యేక పూజలు

**- రాష్ట్ర అభివృద్ధిని కోరుతూ శంకరమఠంలో రామా వజ్జల ప్రత్యేక పూజలు**





**భద్రాద్రి న్యూస్, నవంబర్ 8 ( భద్రాద్రి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయ పరంపర తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భద్రాచలం శ్రీ శృంగేరి మహాసంస్థానం లో వేంచేసియున్న శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి కి గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం శ్రీరేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని, రాజకీయాలలో సీఎం రేవంత్ గతంలో వలె తన విజయపరంపర కొనసాగించే విధంగా బాలా త్రిపుర సుందరి అమ్మవారు శుభాశీస్సులు అందించాలని రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ అమ్మవారిని ప్రార్థించారు .

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ చేసిన దంటిక అశోక్ యాదవ్**





**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 08(భద్రాద్రి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కస్తూర్బా గిరిజన పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి అనంతరం విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమాని ,కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ పదివేల విలువగల క్రీడా సామాగ్రి ని పాఠశాల యాజమాన్యానికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఆటలలో కూడా నైపుణ్యత సాధించి జిల్లా రాష్ట్ర స్థాయిలో మహిళల క్రీడా సత్తా చాటి గురువులకు తల్లిదండ్రుల భవిష్యత్ లో మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నా తరపున మీ పాఠశాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివరంజిని,నాయకులు రాచకొండ రమేష్ బాబు, బైకని నరేందర్ యాదవ్,ఉప్పల వెంకటేష్, చిలకం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బొడ మోహన్ కృష్ణకు ఘన నివాళులు

### కారేపల్లి వివిధ పార్టీల నేతలు సంతాపం వ్యక్తం చేశారు



**కారేపల్లి, నవంబర్ 8 (భద్రాద్రి న్యూస్, రాములు):** కారేపల్లి మాజీ సర్పంచ్ బొడ మోహన్ కృష్ణ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ సందర్భంగా శనివారం వివిధ పార్టీల నేతలు ఆయన నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మోహన్ కృష్ణ ప్రజలతో మమేకమై పనిచేసిన నిజమైన ప్రజానాయకుడని, ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ కలుపుకొని నడిచిన వ్యక్తిత్వం కోల్పోవడం బాధాకరమని తెలిపారు. నివాళులర్పించిన వారిలో అజ్మీర వీరన్న, బోళ్ళ రామస్వామి, హనుమకొండ రమేష్, గంగరబోయిన సత్యం, రాధా గోవిందు, తురక మల్లేష్, గంగరబోయిన మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన అయ్యప్ప స్వాములు

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు అభినందనలు



**కారేపల్లి, నవంబర్ 8(భద్రాద్రి న్యూస్):** సింగరేణి మండలంలోని పోలంపల్లి గ్రామంలో సోనియాగాంధీ నూతన ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో స్థానిక లబ్ధిదారుడు జర్పుల వినోద్ సోనియాగాంధీ నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును శనివారం గ్రామానికి చెందిన అయ్యప్ప గురుస్వాములు మంగీలాల్, రవీందర్, సర్వన్, కిషన్, లక్ష్మణ్ స్వాములు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ స్వామి అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గురు స్వాములు మాట్లాడుతూ, "ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు బాసటగా అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక మంది స్వగృహ స్వప్నం నెరవేర్చుకుంటున్నారు. లబ్ధిదారులు సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భూక్యా రవి, అజ్మీర సంపత్ స్వామి, బోడ అశోక్ (అర్చకులు), అశోక్ స్వామి, వెంకట్ చారి, మోతిలాల్, గుగులోత్ వీరేందర్, జె.వీరేందర్, గోపాల్ స్వామి, గుణ స్వామి, సంతోష్, సాగర్, బోడ ప్రతాప్, వీరు, సర్వన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన మానవతావాది- షేక్ గౌసుద్దీన్

### - పేద యువతికి ఆర్థిక సాయం అందజేసిన బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు



**కారేపల్లి, నవంబర్ 8 (భద్రాద్రి న్యూస్, రాములు):**
సమాజ సేవ అంటే ఏమిటో చూపిస్తూ సింగరేణి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ మళ్లీ ఒకసారి మానవతను చాటుకున్నారు. పేద కుటుంబానికి చెందిన షేక్ జమీల్, షేక్ పర్వీన్ దంపతుల కుమార్తె వివాహ సందర్భంగా గౌసుద్దీన్ స్వయంగా ముందుకు వచ్చి అవసరమైన సామగ్రి మరియు ఆర్థిక సహాయం అందజేశారు. వివాహానికి కావలసిన డబుల్ కాట్ మంచం, డ్రెస్సింగ్ టేబుల్, దివాన్ కాట్, కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్, కుకర్ వంటి సామాను తోపాటు సుమారు రూ .23,000 నగదు సాయం అందజేశారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ చేసిన సేవ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ు "ఇలాంటి మనసున్న వ్యక్తి ఊరికి ఒక్కడుంటే చాలు" అని ప్రశంసల జల్లు కురిపించారు. ఈ కార్యక్రమంలో డొంకిన రవీందర్ గౌడ్, ఎండి కలియుల్లా ఖాన్, తెలుగల్ల రామారావు, జడల కళ్యాణ్, షేక్ యాసిన్, షేక్ మోసిన్, షేక్ అబ్దుల్ వాహెె, తెలంగాణ ఉద్యమ నాయకుడు సోమందల నాగరాజు, ముస్లిం మహిళలు షేక్ హత్, షేక్ జైన్ బి, షేక్ సోను తదితరులు పాల్గొన్నారు. గౌసుద్దీన్ మానవతా సేవను చూసి గ్రామస్తులు ఆయనను "ఆపదలో అండగా నిలిచే నిజమైన ప్రజా సేవకుడు"గా కొనియాడారు.

## సింగరేణి మాజీ సర్పంచ్ బోడ మోహన్ కృష్ణకు నివాళులు

### - బిఆర్ఎస్ నాయకురాలు బానోత్ మంజుల మదన్లాల్ సంతాపం



**కారేపల్లి, నవంబర్ 8 (భద్రాద్రి న్యూస్) :** సింగరేణి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బోడ మోహన్ కృష్ణ మృతి పట్ల వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మోహన్ కృష్ణ భౌతిక కాయానికి బిఆర్ఎస్ నాయకురాలు బానోత్ మంజుల మదన్లాల్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "మోహన్ కృష్ణ గారు ప్రజాప్రతినిధిగా గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేసిన నాయకుడు. ఆయన మరణం గ్రామానికి, పార్టీకి తీరని లోటు" అని పేర్కొన్నారు. నివాళి కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి జగన్ కార్యకర్తలు మురళి పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు

## ఘనంగా గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 8 (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం నగరంలోని ఆర్జేసి విద్యా సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు శని వారం కళాశాలలో ఘనంగా జరిగాయి. పుట్టిన రోజు సందర్భంగా పలువురు పుర ప్రముఖులు, అధ్యాపకులు, రాజకీయ నాయకులు కృష్ణ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన నిండు నూరేళ్ళు ఆయు రారోగ్యాలతో వర్ధిల్లాలని,భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం కళాశాల సెమినార్ హాల్లో అధ్యాపకులు, విద్యార్థుల నడుమ కేక్ కట్ చేశారు.తొలుత పుట్టిన రోజు సందర్భంగా స్థానిక గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయం లో భార్య కవిత తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్స్ ఎ.లింగయ్య,ఎస్.లక్ష్మీపతి,అధ్యాపకులు ఉపేందర్ పాల్గొన్నారు.

# విప్లవ ఉద్యమంలో అమరులకు మరణం లేదు

**- ప్రజా విముక్తికే వారి ఆశయం**

**- పోలంపల్లి చిన్నమడంపల్లిలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి ఘనంగా**




**కారేపల్లి, నవంబర్ 8 (భద్రాద్రి న్యూస్, రాములు):-** సింగరేణి మండలంలోని పోలంపల్లి చిన్నమడంపల్లి గ్రామంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఎగురవేసి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు ఘనంగా అర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం డివిజన్ నాయకుడు గుగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ "కామ్రేడ్ ఎల్లన్న, దొరన్న, మురళి, సురేష్ అన్న, బట్టు అంజయ్య, బిక్కు మియా, తుమ్మలపల్లి హనుమంతరావు, పాయం లక్ష్మీనారాయణ, గుమ్మడి లక్ష్మి నర్సు వంటి విప్లవ వీరులు భూమి-బుక్తి- విముక్తి కోసం తమ ప్రాణాలను అర్పించారు. వీరామరులు లేరు, వారు ప్రజా పోరాటాల్లో శాశ్వతంగా జీవిస్తున్నారు" అని అన్నారు. తేజ నాయక్ మాట్లాడుతూ "దోపిడీ, పిడన, అణిచివేతలేని సమాజం నిర్మాణం కోసం వారు పోరాడారు. దున్నే వానికి భూములు, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉండే ప్రజాస్వామ్య సమాజం ఏర్పాటే వారి కల. ఆ ఆశయాలను నెరవేర్చడం ప్రజాపంథా పోరాటాల ద్వారానే సాధ్యం" అని పేర్కొన్నారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్య పెట్టుబడి విధానాలకు వ్యతిరేకంగా తిరుగుబాట్లు మొదలయ్యాయని, భారతదేశంలో కూడా విప్లవ చైతన్యం ఉద్ధృతంగా వ్యాపిస్తోందని ఆయన అన్నారు. "ఎన్‌కౌంటర్ పేరుతో హత్యలు చేసినా ఉద్యమాలను ఆపలేరు. ప్రజల గొంతు నొక్కే ప్రయత్నాలు ఎప్పటికీ విఫలమవుతాయి" అని తేజ నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మండల నాయకులు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రావుల నాగేశ్వరరావు, కార్యదర్శి తాటి పాపారావు, రైతు సంఘం మండల అధ్యక్షుడు పుల్లకాని సత్తిరెడ్డి, టీయూసీఐ కారేపల్లి మండల కార్యదర్శి ధరావత్ సక్రు నాయక్, ఈసం ఎర్రయ్య, చీమల కృష్ణ, ఎట్టి భద్రమ్మ, కొరస అనంతరాములు, నాగమణి, పద్మ, చిన్నమడంపల్లి గ్రామస్తులు ఈసాల జంపన్న, ఈసాల బక్కయ్య, మోకాళ్ళ రాంబాబు, జిగట బాలకృష్ణ, ఈసాల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వీరమరణం పొందిన వీరుల త్యాగాలు ప్రజా విముక్తి సాధనకు మార్గదర్శకంగా నిలుస్తాయని కార్యకర్తలు తెలిపారు.

# కారేపల్లిలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కారేపల్లి, నవంబర్ 8 (భద్రాద్రి న్యూస్):** వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను సింగరేణి మండల కేంద్రంలో వైరా ఆత్మ కమిటీ డైరెక్టర్ లావుడియా రాజ్ కుమార్ ,యువజన కాంగ్రెస్ నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రివర్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న ప్రజానాయకుడిగా రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలతో పాటు ప్రతి వర్గానికీ చేరువవుతూ సంక్షేమ పాలనను అందిస్తోంది. ముఖ్యంగా "ప్రజల పాలన - ప్రజల కోసం" అన్న నినాదంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పది లక్షల ఆరోగ్యశ్రీ పథకం, కళ్యాణ లక్ష్మి, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, తెల్ల రేషన్ కార్డుదారుల కుటుంబాలకు సన్న బియ్యం, ఇంద్రమ్మ ఇళ్లు, 200 యూనిట్ ఉచిత విద్యుత్, 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు వంటి పథకాల ద్వారా ప్రజల జీవితాలను మెరుగుపరుస్తున్నారు. ఈ సందర్భంగా వైరా ఆత్మ కమిటీ డైరెక్టర్ లావుడియా రాజ్ కుమార్ మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది. ఆయనకు దీర్ఘాయుష్మత్త్వం కలగాలని, ఆయన నాయకత్వం మరింత బలపడాలని కోరుకుంటున్నాము" అని అన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాజేష్ నాయక్, నాయకులు వీరన్న, సక్రు, ధోని, కళ్యాణ్, మహేష్, ప్రసాద్, బాలు, రాంబాబు, రాంకీ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం సౌత్ జోన్ క్రీడల్లో ఎస్ వి ఎం విద్యార్థుల సత్తా




ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 8 (భద్రాద్రి న్యూస్):-
సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన ఖమ్మం సౌత్ జోన్ క్రీడల్లో బాలికల విభాగం అండర్ 17 కబడ్డీ పోటీల్లో ఖమ్మం శ్రీనివాస నగర్ లో గల ఎస్ వి ఎం పాఠశాల విద్యార్థినులు ద్వితీయ స్థానంలో నిలిచి మెమొంటో మరియు సిల్వర్ మెడల్స్ సాధించడం జరిగింది. శనివారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ కిషోర్ , కొండా శ్రీధర్ రావు, ఉమా కిషోర్ పాల్గొని, వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలనీ, క్రీడలు ఆడటం వలన శరీరానికి తగిన వ్యాయామం జరిగి పిల్లలు ఆరోగ్యంగా దృఢంగా ఉంటారనీ, ముఖ్యంగా బాలికలు తమ ఆత్మరక్షణ కొరకు క్రీడలు బాగా దోహదం చేస్తాయనీ, అన్ని రకాల క్రీడల్లో పాల్గొనడం వలన విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందనీ, విద్యార్థులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలలో కూడా పాల్గొనే విధంగా పాఠశాలలో జరుగుతున్న అన్ని క్రీడల్లో పాల్గొని వాటిలోని మెళకువలను వ్యాయామ ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని, వారు చదువుతున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలియజేస్తూ, గెలుపు పొందిన విద్యార్థినులను వారు మనస్ఫూర్తిగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యం.ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ,నవంబర్ 8( భద్రాద్రి న్యూస్):**
శ్రీ పలని కన్వెన్షన్ లో జరిగిన ఖమ్మం 24వ డివిజన్ కార్పోరేటర్ కమర్తపు మురళి సరిత ఏకైక కుమారుడు తపన్ చేతక్, నీకీత వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , సాధు రమేష్ రెడ్డి , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

## రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో 'సర్వజ్ఞ' విద్యార్థుల ప్రతిభ






**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 8 ( భద్రాద్రి న్యూస్):-** ఖమ్మం పట్టణం వీడిఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కళా ఉత్సవ్ పోటీల్లో తమ ప్రతిభను చాటుకుని, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తెచ్చిపెట్టారు. రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో స్కిట్ విభాగంలో ఉమ్మడి జిల్లాల విద్యార్థులతో పోటీ పడి నాలుగవ స్థానంలో విజేతలుగా నిలిచారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు వివిధ రంగాల్లో పాలుపంచుకున్నారు. సర్వజ్ఞ విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ అద్భుతమైన ప్రదర్శనతో అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు విజేతలుగా నిలిచినందుకు మెడల్స్ తో పాటు పార్టిసిపేషన్ సర్టిఫికేట్‌లు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో విజయం సాధించి, రాష్ట్ర స్థాయిలో జరిగిన కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొనడం గర్వకారణం. ఎంతో మంది ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో, స్కిట్ విభాగంలో నాలుగో స్థానం సాధించడం చాలా గొప్ప విజయం. ఈ విజయం వెనుక విద్యార్థుల కఠోర సాధన, అంకితభావం దాగి ఉంది. చదువుతో పాటు సృజనాత్మక రంగాల్లో కూడా విద్యార్థులు ఇలాంటి ప్రతిభ కనబరచడం అభినందనీయం. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను, అని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్స్ మరియు ఉపాధ్యాయులు విజేతలకు అభినంధనలు తెలియజేశారు.

# గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

- కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్
- చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం 3టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు
- జిల్లా పోలీస్ కళాజాత వారిచే కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆవరణలో డ్రగ్స్ పై అవగాహనా కార్యక్రమాల ఏర్పాటు




**కొత్తగూడెం అర్బన్, నవంబర్ 8( భద్రాద్రి న్యూస్):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు చేపడుతున్న చైతన్యం- డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా శనివారం కొత్తగూడెం 3టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ కళాజాత వారిచే రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలలో ద్వారా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా



డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడి యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.తల్లీదండ్రులు తమ పిల్లల కదలికలపై నిత్యం ఒక కంట కనిపెడుతూ వారు చెడు మార్గంలో నడుచుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లా ప్రజలకు డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకే జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో నెల రోజుల పాటు చైతన్యం పేరుతో అవగాహనా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.డ్రగ్స్ రవాణా,వినయోగంపై ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.అనంతరం జిల్లా పోలీస్ కళాజాత వారి చేత హాస్యాస్పదమైన స్కిట్లతో ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులను అలరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్,1టౌన్ సీఐ కరుణాకర్ మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




## వివరాలివే!

**ఇంటర్నెట్ డెస్క్, నవంబర్ 8:** దేశంలోని మహిళలు అన్ని రంగాల్లో సమానంగా ఎదగాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగిని పథకాన్ని తీసుకువచ్చింది. మహిళలు స్వయం ఉపాధి సాదించాలని, ఆర్థికంగా ఎదగాలని వారికి ఆర్థిక భరోసా ఇస్తోంది. సొంత వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలకు వడ్డీ లేని రుణాలు లేదా తక్కువ వడ్డీతో రుణాలను అందిస్తోంది. కేంద్రం అమలు చేస్తున్న ఈ పథకాన్ని పలు రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కూడా అమలవుతోంది. మహిళలు సొంతంగా చిన్న, మధ్య తరహా వ్యాపారాలు ప్రారంభించడానికి ఉపయోగపడుతోంది.

**లోన్ ఎంత వస్తుంది?** ఉద్యోగిని పథకం కింద మహిళలు గరిష్టంగా రూ.3 లక్షల వరకు లోన్ వస్తుంది. ఈ రుణానికి మహిళలు ఎలాంటి సెక్యూరిటీ ఇవ్వాల్సిన పని లేదు. ఈ లోన్ తిరిగి చెల్లించడానికి బ్యాంకులు సుమారుగా 3 నుంచి 7 సంవత్సరాల వరకు సమయాన్ని ఇస్తాయి. ఇది తీసుకున్న లోన్ మొత్తం, బ్యాంకు నిబంధనలపై ఆధారపడి ఉంటుంది.దరఖాస్తు చేయనున్న మహిళ వయస్సు 18 నుంచి 55 ఏళ్ళ మధ్య ఉండాలి. దరఖాస్తుదారు ఇంతకుముందు ఏ ఆర్థిక సంస్థ నుంచి తీసుకున్న రుణాలకూ ఎగవేతదారుగా ఉండకూడదు. దరఖాస్తుదారు కుటుంబ వార్షిక ఆదాయం (%ూఅఅబఖుశ్రీ ×అఎశీఎవ%) సాధారణంగా రూ.2,00,000 మించకూడదు. వితంతువులు, వికలాంగులు, దళిత మహిళలు వంటి కొన్ని వర్గాల మహిళలకు అన్యువల్ ఇన్ కమ్ లిమిట్ వర్తించదు. ఇక కొన్ని రాష్ట్రాల్లో అయితే (%జుస్త్ర%: కర్ణాటక) ఆ రాష్ట్రంలో శాశ్వతంగా నివసిస్తున్నవారై ఉండాలి.

ఈ పథకానికి అప్లై చేసుకోవడానికి మహిళలు బ్యాంకులను సంప్రదించాల్సి ఉంటుంది. కమర్షియల్ బ్యాంకులు, సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, రాష్ట్ర మహిళా అభివృద్ధి కార్పొరేషన్లు వంటి సంస్థల వద్దకు వెళ్లి అధికారులతో మాట్లాడాలి. వారు సూచించిన విధముగా దరఖాస్తు సమర్పించాలి. రాష్ట్ర మహిళా అభివృద్ధి కార్పొరేషన్ కార్యాలయం/ ఆన్‌లైన్ పోర్టల్‌లో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి. వీటిని జిరాక్స్ తీసుకొని అన్ని వివరాలను నింపి అధికారులకు సమర్పించాల్సి ఉంది.

**సమర్పించాల్సిన పత్రాలు:** ఆధార్ కార్డు. పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారమ్, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, చిరునామా ధ్రువీకరణ పత్రం, కుటుంబ వార్షిక ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం (వర్తిస్తే), బీపీఎల్ కార్డు (ఉంటే), పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఏ వ్యాపారానికి దరఖాస్తు చేస్తున్నారో దాని ప్రణాళిక ఉండాలి. ఇక ఈ పథకం ద్వారా దాదాపు 88 రకాల చిన్న వ్యాపారాలకు రుణాలు అందిస్తున్నారు. అగరబత్తీలు/కొవ్వొత్తుల తయారీ, బేకరీ, క్యాంటీన్, కేటరింగ్ సేవలు, గాజుల తయారీ, బ్యూటీ పార్లర్, వంట నూనెల వ్యాపారం, పండ్లు, కూరగాయల అమ్మకం, చేనేత/వస్త్రాలపై ఎంబ్రాయిడరీ పనులు, పాలు/డెయిరీ ఉత్పత్తుల యూనిట్, పాపడ్/జామ్/జెల్లీ తయారీ, పుస్తకాలు/నోట్‌బుక్స్ తయారీ, క్లీనింగ్ పౌడర్, కాఫీ, టీ పౌడర్ తయారీ వంటి వ్యాపారాలకు లోన్లు ఇస్తారు. ఇక వడ్డీ లేని రుణాన్ని షెడ్యూల్డ్ కులాలు , షెడ్యూల్డ్ తెగలు , వికలాంగులు, వితంతువులు వంటి ప్రత్యేక వర్గాలకు చెందిన మహిళలకు అందిస్తారు. లోన్ మొత్తంలో 50 శాతం వరకు సబ్సిడీ వర్తిస్తుంది. అంటే గరిష్టంగా దాదాపు రూ.90,000 వరకు సబ్సిడీ ఉంటుంది. మిగితా రుణాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది. జనరల్, ఓబీసీ మహిళలకు వడ్డీ 10 శాతం నుంచి 12 శాతం మధ్య ఉంటుంది. వీళ్లకు వడ్డీ రేటు బ్యాంకు, రాష్ట్ర వాటా అమలును బట్టి స్వల్పంగా మారవచ్చు. వీరికి కూడా లోన్ మొత్తంలో 30% వరకు సబ్సిడీ లభిస్తుంది. దీనిని ప్రభుత్వమే భరిస్తోంది.

# జర్పుల దస్మ సేవలు మరువలేనివి

- బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు
- కామేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య



**కామేపల్లి,నవంబర్ 8 (భద్రాద్రిన్యూస్):-**గిరిజన మహిళ జర్పుల దస్మ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు వారి సేవలు మరువలేనివని,ఆమె చేసిన ప్రతి పనిలో ముందుంటూ మహిళాలో చురుకైన పాత్ర పోషించి సమస్యలపైనే పోరాడే వ్యక్తి జరుప దస్మా బాయి. ఆమె మృతి పార్టీకి తీరని నష్టం జరిగిందని వారు తెలిపారు.కామేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య అన్నారు. శనివారం కామేపల్లి గ్రామంలోని నిర్వహించిన దస్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె సేవలు మరువలేనివి అని కొనియాడారు.మంచి తనానికి మారుపేరు మనిషికి నిలువెత్తు రూపం దస్మ అని వారు అన్నారు.దస్మకు సంతాపము,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఎప్పటికీ మీ కుటుంబానికి పార్టీ అండగా ఏ సమస్యలు వచ్చినా మీకు మేమున్నామంటూ మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు,సామా మోహన్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకుడు మూడ్ కృష్ణ ప్రసాద్,అజ్మీర రాజు నాయక్. ఆదుర్తి ప్రసాద్,భూక్యా హేమ్లా నాయక్,అజ్మీర బన్సీ లాల్,కామేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ యువజన నేత అజ్మీర కుమార్,గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన అంగరంగ వైభవంగా వేడుకలు

- ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య




**కామేపల్లి,నవంబర్ 8 (భద్రాద్రిన్యూస్):** హైదరాబాద్ రాజధాని నగరంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బరిలో ఉన్న నవీన్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజక వర్గం ఎమ్మెల్యే కోరం కనకయ్య తో పాటు కామేపల్లి మండల ముఖ్య నాయకులతో కలిసి బోరబండ రహమత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలలో భారీ కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు అభిమానులకు మిఠాయి స్వీట్స్ పండ్లు పంచారు. కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి




డైరెక్టర్ కామేపల్లి మాజీ జడ్పీటిసి సభ్యుడు మేకల మల్లిబాబు యాదవ్.కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం.కొండాయిగూడెం సొసైటీ చైర్మన్.ధనియాకుల హనుమంతరావు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ ఫతే అహ్మద్.మాజీ ఎంపీటీసీ సభ్యుడు నల్లమోతు లక్ష్మయ్య. కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోటకూరి శివయ్య.కానుగుల రాధాకృష్ణ.అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర.జిల్లా. నియోజవర్గం.మండల. గ్రామ.నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు తదితరులు పాల్గొన్నారు.


# కిషన్‌రెడ్డి, రేవంత్‌ది ఫెవికాల్ బంధం

- ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం.. ఉత్తి మాటే: హరీశ్



**హైదరాబాద్, నవంబరు 8(భద్రాద్రి న్యూస్):** కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డిది ఫెవికాల్ బంధమని, బీజేపీతో అంటకాగుతున్న సీఎం.. ఢిల్లీలో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ధ్వజమెత్తారు. దొంగే దొంగ అన్నట్టుగా సీఎం తీరు ఉందని విమర్శించారు. బిహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారన్న ఆరోపణలతో ఢిల్లీలోని భట్టి విక్రమార్క ఇంట్లో ఐటీ దాడులు జరిగాయని, గతంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట్లో ఈడీ దాడులు జరిగాయని.. ఆ వివరాలు ఎందుకు బయటకు రావడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం ఉత్తి మాటేనని విమర్శించారు. కాంగ్రెస్ చేతలన్నీ బడా బాబులకు వంత పాడేలా ఉన్నాయని మండిపడ్డారు. “రెండేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రెండు రూపాయలూ ఇవ్వని కాంగ్రెస్ సర్కారు.. బడా కాంట్రాక్టర్లకు మాత్రం భారీగా బిల్లులు చెల్లించింది. సీఎంకు పిల్లల చదువులు ముఖ్యమా? కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్లు ముఖ్యమా?” అని నిలదీశారు. ఉద్యోగులకు ఐదు డీఏలను పెండింగ్‌లో పెట్టిన ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని విమర్శించారు. పీజేఆర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెసకు లేదన్నారు. అంబేడ్కర్ పేరుందనే సచివాలయానికి రావడం లేదని ఆరోపించారు. వెంకటేశ్వరస్వామి కల్యాణం పేరుతో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ చీరలు, సారెలు పంచుతోందని, ఎన్ని చేసినా ఓటర్లు లైన్లు కట్టి బీఆర్ఎసకే ఓటేయాలని డిసైడ్ అయ్యారన్నారు. కాగా, కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి.. మోదీ శిష్యులేనని ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నికలో ఎలాగైనా గెలవాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ప్రణాళికా బద్ధంగా అక్రమాలకు పాల్పడుతోందని దాసోజు శ్రావణ్ కుమార్ ఆరోపించారు.

# చంద్రయాన్ 2 డేటాతో ఇస్రో పోలార్ మ్యాప్



**సూళ్లూరుపేట, నవంబరు 8(భద్రాద్రి న్యూస్):** చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండ్ కావడంలో చంద్రయాన్-2 విఫలమైనా.. ఆ ఆర్బిటర్ కీలక సమాచారాన్ని మాత్రం భూమిపైకి పంపుతూనే ఉంది. ఈ సమాచారం ఆధారంగా ఇస్రో కీలక విషయాలను వెల్లడించింది. తొలి పోలార్ మ్యాప్‌ను తాజాగా విడుదల చేసింది. చంద్రయాన్-2 ఆర్బిటల్ తన డ్యూయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపెర్చర్ రాడార్ డేటాను ఉపయోగించి చంద్రుడి తొలి పోలార్ మెట్రిక్, ఎల్-బ్యాండ్ రాడార్ మ్యాప్‌లను రూపొందించింది. చంద్రుడి ఉపరితలం, ఉపరితలం కింద నిర్మాణాలను గుర్తించడానికి ఈ మ్యాప్‌లు శాస్త్రవేత్తలకు ఉపయోగపడనున్నాయి. మరీ ముఖ్యంగా జాబిల్లిపై ఉండే వనరులను వినియోగించడాన్ని, అదే సమయంలో చంద్రుడిపై ల్యాండింగ్ ప్రదేశాన్ని ఎంపిక చేయడానికి డేటా ఉపకరిస్తుంది.

Printed, Published and Owned by CHENGAPONGUSAIDULU,and printed at KAKATI BABU PRINTERS H No.4-10.Telagarama varam,Laximidevipally, Kothagudem - 507101,Dist .Bhadradri kothagudem, Telangana. And Published At HNo. DA-416,Babu camp,chunchupalli (M), Kothagudem-507101,Dist Bhadradri kothagudem, Telangana.Editor: CHENGAPONGU SAIDULU. RNI TELTEL 2023/90682Call No.6302329046